రైల్వే ప్రయాణికులకు శుభవార్త

- దసరా, దీపావళిని పురస్కరించుకొని
- వేర్వేరు జోన్లలో 39 స్పెషల్ ట్రెయిన్లు
- టైం టేబుల్ ప్రకటించిన ద.మ. రైల్వే

మనతెలంగాణ/హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లోని రైల్వే ప్రయాణికులకు శుభవార్త. నేటి నుంచి మరిన్ని ప్రత్యేక రైళ్లను భారతీయ రైల్వే నడపనుంది. దసరా, దీపావళి సందర్భంగా ఈ రైళ్లు నడవనున్నాయి. కొన్ని రైళ్లు తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాల మీదుగా వెళ్లనున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నడిచే ప్రత్యేక రైళ్ల వివరాలు, రూట్స్, టైమింగ్స్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేర్వేరు జోన్లలో 39 స్పెషల్ ట్రెన్స్ నడపుతోంది.

ఆ రైళ్ల జాబితా వివరాలు ఇలా..

పండుగ సీజన్ సందర్భంగా 200 రైళ్లను నడుపుతామని రైల్వే బోర్డ్ చైర్మన్ వినోద్‌కుమార్ యాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా 39 రైళ్ల జాబితాను రైల్వే మంత్రి పీయూష్ గోయల్ విడుదల చేశారు. అందులో భాగంగా దసరా, దీపావళి సందర్భంగా భారతీయ రైల్వే నడిపే 39 ప్రత్యేక రైళ్లలో తెలుగు రాష్ట్రాల్లో తిరిగే రైళ్లు ఉన్నాయి.

- రైలు నెంబర్ 02774 సికింద్రాబాద్ నుంచి షాలిమార్‌కు ప్రతి మంగళవారం రైలు బయల్దేరుతుంది. అక్టోబర్ 13 నుంచి ఈ రైలు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వరంగల్, రాయనపాడు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.
- రైలు నెంబర్ 02773 షాలిమార్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి బుధవారం రైలు బయల్దేరుతుంది. అక్టోబర్ 14 నుంచి ఈ రైలు అందుబాటులో ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, రాయనపాడు, వరంగల్ రైల్వే స్టేషన్లలో ఆగుతుంది.
- రైలు నెంబర్ 02708 తిరుపతి నుంచి విశాఖపట్నం వారంలో మూడు రోజులు రైలు అందుబాటులో ఉంటుంది. ప్రతీ బుధవారం, శుక్రవారం, ఆదివారం అందుబాటులో ఉంటుంది.
- రైలు నెంబర్ 02707 విశాఖపట్నం నుంచి తిరుపతికి వారంలో మూడు రోజులు రైలు నడుస్తుంది. అక్టోబర్ 15 నుంచి ప్రతి గురువారం, శనివారం, సోమవారం అందుబాటులో ఉంటుంది.
- రైలు నెంబర్ 02784 సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం ప్రతి వారం ప్రత్యేక రైలు నడవనుంది. అక్టోబర్ 17 నుంచి ప్రతి శనివారం సాయంత్రం 5.50 గంటలకు సికింద్రాబాద్‌లో రైలు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.
- రైలు నెంబర్ 02783 విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి వారం ప్రత్యేక రైలు అందుబాటులో ఉంటుంది. అక్టోబర్ 18 నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 6.55 గంటలకు రైలు విశాఖపట్నంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.40 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- రైలు నెంబర్ 02775 కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వరకు వారంలో మూడు రోజులు ప్రయాణిస్తుంది. 2020 అక్టోబర్ 25 నుంచి ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రాత్రి 8.10 గంటలకు కాకినాడ టౌన్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు లింగంపల్లి చేరుకుంటుంది.
- రైలు నెంబర్ 02776 లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు వారంలో మూడు రోజులు ప్రయాణిస్తుంది. అక్టోబర్ 26 నుంచి ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం అందుబాటులో ఉండనుంది.

ఒయు పరిధిలో పరీక్షలు వాయిదా

మనతెలంగాణ/హైదరాబాద్ : భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో బుధ, గురు వారాలలో(అక్టోబర్ 14, 15) జరుగనున్న అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ ప్రకటించింది. ఈ మేరకు ఒయు ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16 నుంచి జరుగనున్న పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని పేర్కొన్నారు.

నిజామాబాద్ ఫలితమే దుబ్బాకలో వస్తది

- ఉత్తమ్ మాట దుబ్బాకలో చెల్లదు
- నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాదే : మంత్రి హరీశ్‌రావు

మన తెలంగాణ/ గజ్వేల్ : నిన్న నిజామాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు డిపాజిట్లు గల్లంతయ్యాయని రేపు దుబ్బాక ఉప ఎన్నికల్లో కూడా అదే జరగబోతోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని రాయపోల్ మండల కేంద్రంలో ఇందుప్రియాలకు చెందిన పలువురు బిజెపి నాయకులు మంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రం నుంచి పింఛన్లు ఇస్తున్నామని బిజెపి ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రతి యేటా టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.11 వేల 7 వందల 20 కోట్లను ఇస్తున్నామని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చే ది కేవలం 210 కోట్లు మాత్రమే అన్నారు. రెండు వందలున్న పింఛన్‌ను రెండు వేలకు చేసిన ఘనత సిఎం కెసిఆర్ దేనని అన్నారు. బిజెపి కొత్త వ్యవసాయ చట్టం తెచ్చి రైతులను ఇబ్బందుల పాలు చేయ్యాలని చూస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాటలు ఆయన ఊరులోనే చెల్లలేదు .. దుబ్బాకలో ఎట్లా నెగ్గుతుందని ఎద్దేవా చేశారు. అన్ని విధాల దుబ్బాకను అభివృద్ధి చేసే బాధ్యత తనదే నని మంత్రి హామీ ఇచ్చారు. ఉ ప ఎన్నికల్లో సోలిపేట సుజాతను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు రాయపోల్ మండలానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ లక్ష్మీ , ఇందుప్రియాల బిజెపి అధ్యక్షుడు సురేష్, మరో రెండు వందల మంది కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, జడ్‌పిటిసి యాదగిరి, ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకలేశ్వర శర్మ, నాయకులు రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేర రహిత సమాజం మోడీ ధ్యేయం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్: నేర రహిత సమాజమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఫింగర్ ప్రింట్ బ్యూరో 2020 కి సంబంధించిన 21 వ అఖిల భారత డైరెక్టర్ల సదస్సులో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఏర్పాటు చేసిన సైబర్ ల్యాబ్‌ను మంగళవారం నాడు కేంద్ర హోంమంత్రి కిషన్ రెడ్డి డిజిటల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం నేరాలు,ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించే ప్రసక్తిలేదని తేల్చిచెప్పారు. నేర రహిత భారత్ ను చూడాలన్నదే కేంద్ర హోంమంత్రిఅమిత్ షా ఆకాంక్ష అని కులం, వర్గం, మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా నేరాలను సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో నేర రహిత భారత్ ను సృష్టించడమే లక్ష్యమన్నారు. మహిళలు, అణగారిన వ్యక్తులపై నేరాలను ప్రభుత్వం ఎప్పటికీ సహించదని, బాధితులందరికీ సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. శాంతిభద్రతలు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, నేరాలను పర్యవేక్షించడంలో గుర్తించడం, పోలీసు బలగాల ఆధునీకరణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం, పోలీసింగ్‌ను మెరుగుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం అందించడంలో కేంద్ర ప్రభుత్వానికి ముఖ్య పాత్ర ఉందన్నారు. పోలీసు బలగాల ఆధునీకరణ యొక్క ప్రాముఖ్యతను కేంద్ర హోంమంత్రి అమిత్ షా నొక్కిచెప్పారని, 2019 20 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం దేశం అంతటా పోలీసు విభాగాల ఆధునీకరణకు రూ.780 కోట్లు విడుదల చేసిందని ఆయన వెల్లడించారు. ఈక్రమంలో వేలిముద్రల యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన కిషన్ రెడ్డి, వేలిముద్ర దాని ప్రత్యేకత, శాశ్వతత, వ్యక్తిత్వం మరియు సముపార్జనలో సౌలభ్యం కారణంగా ఒక ముఖ్యమైన సాధనం అయిందన్నారు. నేరాలు, నేరస్థులను డాక్యుమెంట్ చేయడంలో, ట్రాక్ చేయడంలో, రికార్డులు వేలిముద్రల డేటా డిజిటలైజేషన్ కీలకంగా మారిందన్నారు. కంప్యూటరీకరించిన నేషనల్ ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం (నాఫిస్) త్వరలో క్రియాత్మకంగా మారి పోలీసు బలగాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఎన్సిఆర్‌బి ఫోరెన్సిక్ టూల్స్ తో ఏర్పాటు చేసిన సైబర్ ల్యాబ్ ద్వారా సైబర్ నేరాల దర్యాప్తులో ఈసైబర్ ల్యాబ్ వర్చువల్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.ఎన్సిఆర్‌బి భాగస్వామ్యంతో నాఫిస్ పెను మార్పులకు కీలక పాత్ర పోషిస్తుందని ఎన్సిఆర్‌బి డైరెక్టర్ రాంఫాల్ పవార్ తెలిపారు. రియల్ టైమ్ ప్రాతిపదికన, వేలిముద్రల ఆధారంగా నేరస్థులను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు నాఫిస్ సహాయం అందిస్తుందన్నారు. ఈ .వీడియో కాన్ఫరెన్సింగ్ లో గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని ఎన్సిఆర్‌బికి చెందిన మూడు శిక్షణా కేంద్రాల అధికారులతో పాటు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు హాజరయ్యారు.

మళ్లీ ఉప్పొంగిన కృష్ణమ్మ

శ్రీశైలం

- శ్రీశైలం 10గేట్లు, సాగర్ 18 గేట్లు బార్లా
- శ్రీశైలంకు 4లక్షల క్యూసెక్కుల భారీ వరద
- బార్లా తెరుచుకున్న కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల గేట్లు

మనతెలంగాణ/నాగర్‌కర్నూల్ ప్రతినిధి : కృష్ణమ్మ మళ్లీ ఉప్పొంగింది. కృష్ణా నదికి భారీ వరద వస్తుండడంతో శ్రీశైలం ప్రాజెక్టు వైపుకు 4లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయ్యింది. దీంతో అధికారులు మంగళవారం పది గేట్లను 15అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్‌కు 3లక్షల 77వేల క్యూసెక్కులు వదులుతున్నారు. దీంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 27వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో సాగర్ వైపుకు భారీ వరద కొనసాగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 18 గేట్లను ఎత్తి దిగువ పులిచింతల ప్రాజెక్టుకు 3లక్షల 42వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎగువ మహారాష్ట్ర, కర్ణాటకలతో పాటు తెలుగు రాష్ట్రాలపై బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో కృష్ణా బేసిన్‌లో భారీ వర్షాలు నమోదయ్యాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సోమ,మంగళవారాలలో భారీ వరద శ్రీశైలంకు చేరుకుంది. జూరాలకు లక్షా 90వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా అధికారులు 25గేట్లను ఎత్తి లక్షా 75వేల క్యూసెక్కులను దిగువ శ్రీశైలంకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పతి ద్వారా మరో 26వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి 2లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర, హంద్రీ నదుల నుంచి లక్ష క్యూసెక్కుల వరద శ్రీశైలంకు వచ్చి చేరుతుంది. కర్ణాటకలోని అలమట్టికి 53వేల క్యూసెక్కులు, నారాయణపూర్ 85వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. తుంగభద్ర నదికి 43వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 4లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా పులిచింతలకు అంతే మేరకు అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకు 9వేల క్యూసెక్కులు విద్యుత్ ఉత్పత్తి కోసం 24వేల 500 క్యూసెక్కుల చొప్పున నీటిని వినియోగిస్తున్నారు. దీంతో కృష్ణా బేసిన్‌లోని అలమట్టి నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు గేట్లన్ని బార్లా తెరిచి సముద్రంలోకి నీటిని వదులుతున్నారు. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులన్ని నిండుకుండను తలపిస్తూ జలకళను సంతరించుకున్నాయి. ఇదిలా ఉండగా మరో వారం రోజుల పాటు కృష్ణా బేసిన్‌లో వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

నాగార్జున సాగర్

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
కార్య నిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం, ప్రాజెక్ట్ డివిజన్-1
5వ అంతస్తు, వెస్ట్ వింగ్, స్వర్ణజయంతి కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038
NIT No.: HMDA/DEV/SE-II/08/2020-21, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ: 12.10.2020
రెండు (02) సంవత్సరాల కాలపరిమితితో మూసాపేట్ ఫ్లైఓవర్, హైటెక్ సిటీ ఫ్లైఓవర్ ఆర్ఓబి వద్ద మరియు బాపుఘాట్ బ్రిడ్జ్ వద్ద ఎల్ఇడి వీధిదీపాల ఆపరేషన్ & నిర్వహణ (O&M) కొరకు స్కాలర్ నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు కోరుతున్నారు. డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 15.10.2020న మ॥ 3.00గంటల నుండి మరియు బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ: 22.10.2020న మ॥ 3.30గంటల వరకు. తదుపరి వివరముల కొరకు https://tender.telangana.gov.in ను సందర్శించండి.
సం/- పర్యవేక్షక ఇంజనీర్-2, HMDA
DIPR Ro No.5918-PP/CL/ADVT/1/2020-21, Dt: 13.10.2020

తెలంగాణ ప్రభుత్వము
దేవాదాయ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No. EE/22/Tender Notice/2020, తేది: 13.10.2020
రూ. 50.00 లక్షల వ్యయముతో కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి (మం॥), రేకుర్తి (గ్రా॥)లో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ పున: నిర్మాణము కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుతున్నారు. మరింత సమాచారం కొరకు https://tender.telangana.gov.inను దర్శించగలరు. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14.10.2020. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు (దాఖలు) తేది: 29.10.2020.
సం/- (ఇ. శ్రీనివాస్ రావు) అడిషనల్ కమీషనర్, దేవాదాయ శాఖ, హైదరాబాద్
DIPR RO NO. 3748-DP/CL/ADVT/1/2020-21, Dt: 13.10.2020

తెలంగాణ ప్రభుత్వము
దేవాదాయ ధర్మాదాయ శాఖ, రంగారెడ్డి జిల్లా
G.O. Rt. No.227/2020 దేవరంగ ప్రకటన తేది : 09.09.2020
(G.O. M.S. No.227/20 రెవెన్యూ (ఎండోమెంట్స్-II) శాఖ, తేది : 09.09.2020 ప్రకారం ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 33/2017 చట్టం ద్వారా సవరించుయున్న ప్రకారం తెలంగాణ చారిటబుల్ మరియు హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్ మరియు ఎండోమెంట్స్ యాక్ట్ 1987 లోని సెక్షన్ 15 నందలి సబ్ సెక్షన్ (1) క్రింద కనపరిచిన దేవాలయములకు నోటీసు జారీ అయిన తేదీ నుండి (20) రోజుల అనంతరము నాన్ హెరిడిటరి ట్రస్టు బోర్డు నియమించబడును. ఇట్టి అదేశాలననుసరించి శ్రీయుత ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఈక్రింద దేవాలయములకు ట్రస్టు బోర్డు నోటిఫికేషన్ జారీ చేసియున్నారు. ఆసక్తి గలవారు ట్రస్టీ షిప్ కొరకు వారి దరఖాస్తులను దేవాదాయ చట్టంలోని 17వ సెక్షన్ నందలి సబ్ సెక్షన్ (3) క్రింద నిర్ణీత ప్రొఫార్మాలోని (ఫాం-II)లో ఈ నోటీసు తేది నుండి 20 రోజులలోపు సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, రంగారెడ్డి వారికి పంపవచ్చును. క్ర.సం./ జిల్లా : రంగారెడ్డి/ దేవాలయముల వివరములు/ ఉప కమీషనర్ వారి సూచిక/ విభజన : 1) శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము, నిర్మావిల్లి గ్రా॥, కేశంపేట మం॥, A4/2991/20, Dt :21.9.2020, 6(సి); 2) శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము, వేములనర్వ గ్రా॥, కేశంపేట మం॥, A4/2993/20, Dt :21.9.2020, 6(సి); 3) శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవస్థానము, కాకునూరు గ్రా॥, కేశంపేట మం॥, A4/2992/20, Dt :21.9.2020, 6(సి); 4) శ్రీ అనంతస్వామి దేవస్థానము, పెంజర్ల గ్రా॥, కొత్తూరు మం॥, A4/2982/20, Dt :21.9.2020, 6(సి); 5) శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము, మామిడిపల్లి గ్రా॥, నందిగామ మం॥, A4/2995/20, Dt :21.9.2020, 6(సి); 6) శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము, చేగూరు గ్రా॥, నందిగామ మం॥, A4/2994/20, Dt :21.9.2020, 6(సి); 7) శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము, ఎలికట్ట గ్రా॥, ఫరూఖ్‌నగర్ మం॥, A4/2996/20, Dt :21.9.2020, 6(సి); 8) శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానము, దేవునిపల్లి గ్రా॥, ఫరూఖ్‌నగర్ మం॥, A4/2997/20, Dt :21.9.2020, 6(సి); 9) శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము, చౌదమ్మగుట్ట గ్రా॥, ఫరూఖ్‌నగర్ మం॥, A4/2988/20, Dt :21.9.2020, 6(సి).
సం/- ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్
DIPR RO No.5955-PP/CL/Adv/1/2020-21, తేది : 13.10.2020

BRILLIANT GROUP OF TECHNICAL INSTITUTIONS
(Approved by AICTE & Affiliated to JNTU, Hyderabad)
(Sponsored by Brilliant Grammar School Educational Society, Dilsukhnagar)
Abdullapur (V), Hayathnagar (M), R.R. Dist., Hyderabad - 501 505
Website: www.b-iet.ac.in www.knrcer.ac.in www.bgiic.ac.in
E-mail: principal@b-iet.ac.in principal@knrcer.ac.in principal@bgiic.ac.in
POLYCET SPOT ADMISSIONS NOTIFICATION - 2020
Brilliant Institute of Engineering and Technology (BRIL) Polytechnic Shift-II Branches:CIV,EEE,MEC,ECE
Kasireddy Narayanreddy College of Engineering and Research (KNRR) Polytechnic Shift-II Branches:CIV,EEE,MEC,ECE
Brilliant Grammar School Educational Society's Group of Institutions (BRIG) Polytechnic Shift-II Branches:CIV,EEE,MEC,ECE
Spot admissions will be made as per the guidelines given by the Convener POLYCET-2020. Those who are interested to take admission have to take applications in the respective college from 15.10.2020 to 16.10.2020.SPOT ADMISSIONS will be conducted on 17.10.2020. Candidate should come to the college at 10.00 AM along with the all original certificates and The seats will be allotted based on the merit and at the prescribed fees as per the guidelines issued by CONVENOR, TSPOLYCET-2020 Commissioner of Technical Education, Govt of Telangana.
Contact: 7731064433/ 9701340896 Sd/- Secretary

BRILLIANT GROUP OF TECHNICAL INSTITUTIONS
(Approved by AICTE & Affiliated to JNTU, Hyderabad)
(Sponsored by Brilliant Grammar School Educational Society, Dilsukhnagar)
Abdullapur (V), Abdullapur (M), R.R. Dist., Hyderabad - 501 505
Website: www.b-iet.ac.in www.knrcer.ac.in www.bgiic.ac.in
E-mail: principal@b-iet.ac.in principal@knrcer.ac.in principal@bgiic.ac.in
ECET SPOT ADMISSIONS NOTIFICATION - 2020
BRILLIANT INSTITUTE OF ENGINEERING AND TECHNOLOGY (BRIL) Branches:CIV,CSE,ECE,EEE,MEC
KASIREDDY NARAYANREDDY COLLEGE OF ENGINEERING AND RESEARCH (KNRR) Branches:CIV,CSE,ECE,EEE,MEC
BRILLIANT GRAMMAR SCHOOL EDUCATIONAL SOCIETY'S GROUP OF INSTITUTIONS (BRIG) Branches:CIV,CSE,ECE,EEE,MEC,PHARMACY
Spot admissions will be made as per the guidelines given by the Convener ECET-2020 Those who are interested to take admission have to take applications in the respective college from 14.10.2020 to 15.10.2020. SPOT ADMISSIONS will be conducted on 16.10.2020. Candidate should come to the college at 10.00 AM along with the all original certificates and The seats will be allotted based on the merit and at the prescribed fees as per the guidelines issued by CONVENOR, TSECET -2020 Commissioner of Technical Education, Govt of Telangana.
Contact: 7731064433/ 9701340896 Sd/- Secretary

యూనియన్ బ్యాంక్ Union Bank of India
సికింద్రాబాద్ బజార్ బ్రాంచ్ (0043), డోర్ నం. 15-1-522/25, వాసన్ హైట్స్, 1వ అంతస్తు, సికింద్రాబాద్ బజార్, హైదరాబాద్- 500012, తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: cb0043@corpbank.co.in, మమ్మల్ని సంప్రదించగలరు: www.corpbank.com
ఫోన్ నంబర్: +91-4023447916/24745587/23447903
దిగువ వారి నుండి: ఇ-వాల్రిఫికేషన్ బ్యాంక్, సికింబాద్ బజార్ బ్రాంచ్ (0043), డోర్ నం. 15-1-522/25, వాసన్ హైట్స్, 1వ అంతస్తు, సికింబాద్ బజార్, హైదరాబాద్-500012, తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: cb0043@corpbank.co.in, మమ్మల్ని సంప్రదించగలరు: www.corpbank.com, మమ్మల్ని సంప్రదించగలరు: +91 40 23447916/24745587/ 23447903.
దిగువ వారికి: మెస్సర్స్ రాయల్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత) ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీ బండి రాము, డోర్ నం. 24-66, ప్లాట్ నం. 108 & 109, లక్ష్మీనగర్, ఐడిఎ, ఉప్పల్, రంగారెడ్డి జిల్లా- 500039, తెలంగాణ రాష్ట్రం.
శ్రీ బండి రాము (హామీదారు), ఇ.నం. 3-6-56, సుమతి నిలయం ప్రక్కన, ఇందిరా నగర్, రామంతాపూర్, హైదరాబాద్-500013, తెలంగాణ రాష్ట్రం.
రిఫరెన్స్ నం. OR: SBR:CLUCC: SARFAESI 13(2): నోటీసు: 2020-21, తేది: 09.10.2020
సర్టిఫైడ్, R.P.A.D ద్వారా
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు
1. మీలోని నం. 1 మా బ్యాంకు వద్ద దిగువ క్రెడిట్ సదుపాయములను వినియోగించుకున్నారు.

సదుపాయము	సదుపాయ మంజూరు	మిగిలిన బకాయి మొత్తం
CLUCC-560371000019211 CIF ID: 1000112240	రూ. 8,40,000.00	రూ. 9,13,111.96

మీరు బకాయిలను చెల్లించుటలో విఫలమైన దృష్ట్యా కోరిన విధంగా భాగాలను సక్రమంగా నిర్వహించనందున మేము ఇన్‌కమ్ రికగ్నిషేషన్ అండ్ ప్రొవిజనింగ్ నిబంధనలకు అనుగుణంగా ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరిస్తూ మీ ఖాతా/లు 31.01.2020న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి.
పైన తెలిపిన సదుపాయాలకు సంబంధించి మా పేరున మీరే అమలు చేయబడిన సెక్యూరిటీ డాక్యుమెంట్లను అనుసరిస్తూ మరియు/లేదా ఆర్‌బిఐ సూచనల ప్రకారం మాకు సంక్రమించిన విచక్షణ ప్రకారం మాకు పేర్కొన్న లెండింగ్ రేటు ప్రకారంగా మరియు/లేదా ఆర్‌బిఐ సూచనల ప్రకారం తెలిపిన రేటు వంతున వడ్డీ విధించేందుకు మాకు అధికారం కలదు. ఓవర్‌డ్యూ మొత్తాలు మరియు/లేదా ఖాతాలకు సంబంధించి సాధారణ వడ్డీ రేటుపై మరియు 02.00%పై రేటు వంతున ఓవర్‌డ్యూ వడ్డీలను విధించేందుకు మాకు అధికారం కలదు.
దిగువ నెలవారి విధించిన రేట్ల వంతున పై సదుపాయములకు సంబంధించి మా పేరున మీరే అమలు చేయబడిన సెక్యూరిటీ డాక్యుమెంట్ ప్రకారం వడ్డీ విధించేందుకు మాకు అధికారం కలదు.

ఖాతా నం.	Fixed/Floating ROI Linked to Banks PLR/COBAR/BASE RATE/MCLR	ఓవర్‌డ్యూ వడ్డీ రేటు(%)	మొత్తం వడ్డీ రేటు
CLUCC-560371000019211 CIF ID: 1000112240	09.95% (ఫ్లోటింగ్)	02.00%	11.95%

పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలోని నం. 1 నుండి బ్యాంకుకు రావలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ విధంగా ఉన్నవి: CLUCC-560371000019211

(a)	CLUCC-560371000019211 నందు మిగులు బకాయి మొత్తం. 30.09.2020 వరకు తగించబడిన వడ్డీతో సహా ఖాతా పుస్తకాల ప్రకారం ఖాతా	రూ. 9,13,111.96
(b)	01.10.2020 నుండి ఈ నోటీసు తేది వరకు లెక్కించబడిన నిబంధన వడ్డీ కాని లెక్కించబడినా అవధి.	రూ. 2,691.00
(c)	ఓవర్‌డ్యూ వడ్డీ రూ. లేదు	రూ. ఏమీలేదు
(d)	ఈ నోటీసు (ఎ)+(బి)+(సి) తేది నాటికి బ్యాంకుకు రావలసిన మొత్తం బకాయి	రూ. 9,15,802.96

పైన తెలిపిన విధంగా క్లెయిమ్ చేసిన అప్పులకి పూర్తిమొత్తం

సదుపాయము	మొత్తం క్లయిమ్
CLUCC-560371000019211	రూ. 9,15,802.96
పూర్తి మొత్తం	రూ. 9,15,802.96

బ్యాంకుకు బకాయి పడిన నగదు లేదా బకాయి కాలేయే నగదు తిరుగు చెల్లింపునకు హామీ కల్పించేందుకు, మీరు నం. 1 (బి) 07.06.2010న CLUCC-560371000019211 కొరకు డాక్యుమెంట్లను అమలు చేసారు మరియు ఇఎంక్ ద్వారా మా పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించారు.
స్థిరాస్తి యొక్క తగిన దిగువ తెలుపబడినవి
ఎస్ఎఫ్‌టి, ఉప్పల్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండ, ఉప్పల్ బల్లా గ్రా॥ వద్ద సర్వే నం. 553, ప్లాట్ నం. 108 & 109లో కలిగిన 300 చదరపు విస్తీర్ణము గల యూనిట్. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 119 & 120, తూర్పు: ప్లాట్ నం. 109 బి, పడమర: 20' వెడల్పు రోడ్డు.
ఈ నోటీసు స్వీకరణ తేదీనాటి చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం ప్రాపర్టీరక్షణగా మా ముందస్తు సమతి లేకుండా అమ్మకము, లీజు లేదా ఇతరత్రా ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ అస్సులో ఎటువంటి మీలోని నం. 1 బదిలీ చేయరాదని గమనించగలరు.
మీలోని నం. 1 అయిన రుణగ్రహీత భవిష్య వడ్డీతో పైన తెలిపి